# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 267 | బుధవారం | 19 - 02 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in


## న్యాయవాదికి గుండెపోటు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



తెలంగాణ హైకోర్టులో విషాదం నెలకొంది. హైకోర్టులో కేసు వాదిస్తుండగా ఓ న్యాయవాది గుండెపోటుకు గురయ్యాడు. కోర్టు హాలులోనే న్యాయవాది కుప్పకూలిపోయాడు. దీంతో అప్రమత్తమైన జడ్జి, ఇతర న్యాయవాదులు.. బాధిత న్యాయవాదిని హుటాహుటిన చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే న్యాయవాది మృతి చెందినట్లు ఉస్మానియా వైద్యులు నిర్ధారించారు. గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన న్యాయవాదిని వేణుగోపాలరావుగా గుర్తించారు. సంతాపంగా 21వ కోర్టు హాలులో జడ్జి విచారణను నిలిపివేశారు. మిగిలిన కోర్టు హాళ్లలోనూ రెగ్యులర్ పిటిషన్లను వాయిదా వేశారు. మృతుడి నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి. న్యాయవాది వేణుగోపాలరావు మృతిపట్ల హైకోర్టు జడ్జిలు, న్యాయవాదులు, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## హరీశ్‌రావు ప్రతిష్ట దెబ్బతీసేందుకు ప్రయత్నాలు

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, బీఆర్ఎస్ కీలక నేతగా ఉన్న మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రతిష్ట దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ కాంగ్రెస్ పార్టీ తమ నేతల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతోందని మండిపడ్డారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్‌పై అసభ్య పోస్టులు పెడుతున్న వారిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించడం లేదన్నారు. కనీసం ఈ రోజు తాము ఇస్తున్న ఫిర్యాదు ఆధారంగానైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను కోరామన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్న పోలీసులు.. కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు ఎన్ని దారుణాలు చేసినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా పోస్టులు పెడుతున్న వారిపై వరుసగా కేసులు పెడుతున్నారని.. కొందరిపై మళ్లీ.. మళ్లీ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. పోలీసులు వెంటనే నిష్పాక్షిక చర్యలు చేపట్టాలని.. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని.. గతంలో కేటీఆర్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేసినందుకు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల సంఘాలు స్పందించాయన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సంఘాలు ఎందుకు మౌనంగా ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు 'నో,మైలేజీ?



- ప్రచారం చేసుకోలేకపోతోందా..?
- కొత్త రేషన్‌కార్డుల జారీతో మంచి మైలేజీ వస్తుందని భరోసా..
- ప్రతిపక్షాల సోషల్ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో హస్తం పార్టీ విఫలం..?
- బీఆర్ఎస్, బీజేపీ కాంగ్రెస్ పాలనను తప్పు పడుతున్నా వైనం..?

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణలో దశాబ్దం తర్వాత అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. కేసీఆర్ పాలనను మరపించేలా పాలన సాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈమేరకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. అయితే ఇంకా చాలా హామీలు మిగిలే ఉన్నాయి. అమలు చేసినవాటికన్నా పెండింగ్‌లో ఉన్నవే ఎక్కువగా ఉన్నాయి. దీంతో హస్తం పార్టీకి ఆశించిన మైలేజీ రావడం లేదు. వాస్తవానికి రుణమాఫీ, కొత్త రేషన్‌కార్డుల జారీతో మంచి మైలేజీ వస్తుందని హస్తం నేతలు భావించారు. కానీ, ప్రచారంలో పార్టీ నేతలే వెనుకబడుతున్నారు. అంతర్గత కుమ్ములాటలు, అలకల కారణంగా చేసిన పని చెప్పుకోలేకపోతున్నామని హస్తం నేతలు భావిస్తున్నారు. కలిసి కట్టుగా ప్రభుత్వ చేసే పనులను ప్రజలకు చెప్పాలని పెద్దలు కోరుతున్నారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఇదే పనిచేస్తున్నారు. అయినా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో నేతలు విఫలం అవుతున్నారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్‌పై విపక్షాలు బలంగా వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ అనేక వియాల్లో కాంగ్రెస్ పాలనను తప్పు పడుతున్నాయి. హామీలు అమలు చేయలేదని ఎత్తి చూపుతున్నాయి.సీఎం ఢిల్లీ నెలనెలా ఢిల్లీకి వెళ్లడాన్ని హైలెట్ చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్రభావంతో ప్రజలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్న భావనలోనే ఉంటున్నారు. ప్రతిపక్షాల సోషల్ ప్రచారాన్ని తిప్పి కొట్టడంలో హస్తం పార్టీ సోషల్ మీడియా విఫలమవుతోంది. మరోవైపు పథకాలను కూడా సోషల్ మీడియా వేదికగా పెద్దగా ప్రచారం చేసుకోవడం లేదు. మంచైనా, చెడైనా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే క్షేత్రస్థాయికిచేరుతుంది. దీనిని గుర్తించిన బీఆర్ఎస్ కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది. బలంగా గ్రౌండ్ లెవల్‌కు తీసుకెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కొన్ని మంచి పనులు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ. ఇందులో ఫ్రీ బస్సు, రైతు రుణమాఫీ గేమ్ చేంజర్ పథకాలు. కానీ, వీటిని హస్తం నేతలు ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యారు. దీనికి ప్రధాన కారణం నాయకత్వ లోపం, వ్యూహాత్మక తప్పిదం. ఉచిత ప్రయాణంతో నెలకు సుమారు రూ.3 కోట్ల రూపాయలు మహిళలకు మిగులుతున్నాయి. దీనిని ప్రచారం చేసుకోవడం లేదు. క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం లేదు. ఇక రుణమాఫీతో రైతులకు లక్షల మంది రైతులకు కోట్ల రూపాయల లబ్ధి కలిగింది. కానీ దీనిని కూడా సరిగా ప్రచారం చేసుకోలేకపోయింది.

రూ.500 సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కారణంగా కూడా పేద, మధ్య తరగతి ప్రజలకు భారీగా లబ్ధి కలుగుతోంది. దీనిని లెక్కలతో సహా వివరించడంలో పాలకులు విఫలమవుతున్నారు. ఈ కారణంగా కాంగ్రెస్ పార్టీ వెనుకబడిపోయింది. ఇదిలా ఉంటే టీపీసీసీ రాష్ట్రంలో క్యాడర్‌ను యాక్టివ్ చేయడంలో విఫలమవుతోంది. బీఆర్ఎస్ ఏ కార్యక్రమం చేసిన క్షేత్రస్థాయిలో సంబురాలు నిర్వహించేది. ఇప్పటికీ ప్రతిపక్షంగా కూడా అదే చేస్తోంది. కానీ, కాంగ్రెస్ పార్టీ ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఎమ్మెల్యేలు, టీపీసీసీ కూడా ఈమేరకు యాక్టివ్ చేయడం లేదు. పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో జాప్యం కూడా క్యాడర్‌లో నిస్తేజానికి కారణం. మరోవైపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం కారణంగా కూడా కేడర్ యాక్టివ్‌గా లేదని తెలుస్తోంది. ఇప్పటికైనా టీపీసీసీ చీఫ్, సీఎం మైలేజీ రావడంలో ఎక్కడ లోపం జరుగుతుందో గుర్తిస్తారా లేదా అన్నది తదుపరి చర్యలతోనే తెలుస్తుంది.

## జేఎన్‌టీయూ వీసీగా కిషన్ కుమార్ రెడ్డి నియామకం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



జేఎన్‌టీయూ ఉప కులపతిగా టీ కిషన్ కుమార్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉత్తర్వులు జారీ చేశారు. జేఎన్‌టీయూ వీసీగా కిషన్ కుమార్ రెడ్డి.. పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మూడేండ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. జేఎన్‌టీయూ వీసీగా నియమితులైన కిషన్ కుమార్ రెడ్డికి యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.గతేడాది మే 21న ఖాళీ అయిన వర్సిటీ వీసీ పోస్టును భర్తీ చేసేందుకు ప్రభుత్వం పలుమార్లు ప్రయత్నించినా సాంకేతిక కారణాల రీత్యా నియామక ప్రక్రియ రెండుసార్లు వాయిదా పడింది. జనవరి 27న సెర్చ్ కమిటీ సమావేశం జరిగినప్పటికీ, తాజాగా శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మూడోసారి నియామక ప్రక్రియ నిలిచిపోయినట్లు వార్తలు వచ్చాయి. కానీ ఎట్టకేలకు జేఎన్‌టీయూకు పూర్తిస్థాయి వీసీని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జేఎన్‌టీయూకు ఇన్‌చార్జ్ వైస్‌చాన్స్‌లర్‌గా ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి కొనసాగుతున్నారు.

## మహా శివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు.. రాష్ట్రంలోని శివాలయాలకు పోటెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మహా శివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు అధికంగా వెళ్ళే వేములవాడ, శ్రీశైలం, ఏడుపాయల, కీసర, పాలకుర్తి దేవాలయాలకు వెళ్ళే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.గత సంవత్సరం కంటే భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు నడిపేలా ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. బస్టాండ్‌ల వద్ద అధిక రద్దీ ఉన్నప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఈడి మునిశేఖర్, సీటీఎం శ్రీధర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప పాల్గొన్నారు.

## ఉపాధ్యాయలకు అండగా ఉంటా

**ఖమ్మం జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**



ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొని ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బీజేపీకి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పీఆర్సీ ఏమైంది... డీఏలు ఏమయ్యాయని నిలదీ శారు. సీపీఎస్ విధానంపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారని అడిగారు. గతంలో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపిస్తే ఓరిగింది ఏమీ లేదని విమర్శించారు. బీజేపీ పాలనలో దేశం సుభిక్షమని.. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ..

■ మిగతా 4లో..

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ కడియం కావ్య

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**



హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కేఆర్ నాగరాజులతో కలిసి వరం గల్ అభివృద్ధికి రానున్న బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని ఎంపీ కడియం కావ్య సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో సీఎం ఇచ్చిన హామీల ప్రకారం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు, టెక్స్‌టైల్ పార్క్, ఐటీ, పర్యాటక, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని..

■ మిగతా 4లో..

## రేవంత్ రెడ్డికి స్వార్థం తప్ప ఇంకోటి తెలియదు..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

రేవంత్ రెడ్డికి స్వార్థం తప్ప ఇంకోటి తెలియదు.. రియల్ ఎస్టేట్ తప్ప.. స్టేట్ ఫికర్ లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.అన్నదాతలు, మహిళలు జాగ్రత్తగా, చైతన్యవంతంగా ఉండాలి. నాగర్‌కర్నూల్ జిల్లాలో రుణమాఫీ కాక చందు అనే రైతు బ్యాంక్ ముందు బైక్ కాలబెట్టి నిరసన చెప్పిండు. ఆదిలాబాద్‌లో జాదవ్ రావు అనే రైతు బ్యాంకులోనే ఎండ్రిన్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మేడ్చల్‌లో సురేంద్ రెడ్డి అనే రైతు వ్యవసాయ శాఖ కార్యాలయంలోనే సూసైడ్ చేసుకున్నాడు. చివరకు రియల్ ఎస్టేట్ ఏజెంట్ వేణోగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దరిద్రపు పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. దయచేసి మళ్లీ మోసపోవద్దు అని కేటీఆర్ సూచించారు.మళ్లీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి.. ఎకరం, అర ఎకరానికి పైసలు వేస్తుండు. ఒక్క విషయం గుర్తు పెట్టుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బాకీ పడ్డది ఒక్కొక్క ఎకరానికి రూ. 17500. మళ్లా నమ్మి మోసపోతే.. మనల్ని ఎవరు కాపాడలేరు. పంచాయతీ ఎన్నికల్లో ఓట్ల కోసం ఇంటికొచ్చే కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి అడగండి.. రైతు బంధు, తులం బంగారం, 2500 ఎక్కడా అని అడగాలి.. స్కూటీలు ఏమైనయ్ అని ప్రశ్నించాలి. స్కూటీలు లేవు కానీ లూటీ మాత్రం బాగా నడుస్తుంది. తుక్కుగూడ నుంచి ఇక్కడి దాకా.. రేవంత్ రెడ్డి ఆయన సోదరులు ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీ.. ఏఐ సిటీ అని డ్రామా చేస్తుండ్రు. వెల్దండ వద్ద రేవంత్ కుటుంబానికి 500 ఎకరాలు ఉండే. మళ్లా 1000 ఎకరాలు సంపాదించిండు. మళ్లీ కొత్త కథ పెట్టిండు.. అత్తగారి ఊరికి కొత్త రోడ్డు వేసుకుంటడ. 1200



ఎకరాల రేట్లు పెంచుకునేందుకు కథలు పడుతుండు రేవంత్ రెడ్డి.. ఆయనకు స్వార్థం, తప్ప ఇంకోటి తెలియదు. రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ ఫికర్ లేదు. ఇలాంటి రేవంత్ రెడ్డిని అసలు నమ్మకండి అని కేటీఆర్ సూచించారు.బిల్లులు రాక సర్పంచ్‌లు ఆగం అవుతున్నారు. వారి గోస పుచ్చుకుంటున్నడు రేవంత్ రెడ్డి. సచివాలయం చుట్టూ తిప్పించుకునంటున్నడు. 600 కోట్ల ఇస్తే అయిపోతది. పాడి రైతులు ఇప్పటి వరకు పైసల్లేవు. మాటలు మాత్రం కోటలు దాటుతున్నయ్ అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.



## మోడీ, రాహుల్ కులాల కుంపట్లు?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ రాజకీయాల్లో కొద్ది రోజుల నుంచి టాపిక్ మారిపోయింది. రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ బీసీ కాదని ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని వాదిస్తున్నారు. వెంటనే బీజేపీ నేతలు రాహుల్ గాంధీ కులం, మతం ఏమిటని ప్రశ్నించడం ప్రారంభించారు. ఈ వాదోపవాదాలు రెండు పార్టీల మధ్య హోరాహోరీగా సాగుతున్నాయి. ప్రతీ రోజూ ఎవరో ఒకరు ఈ అంశంపై చర్చ పెడుతున్నారు. దీంతో బీఆర్ఎస్ గురించి ఎవరూ మాట్లాడటం లేదు. ఆ పార్టీ నుంచి కూడా ఎవరూ ఈ టాపిక్

■ మిగతా 4లో..

# ఇక ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణలో ఇసుక కొరతను తీర్చేందుకు రేవంత్ సర్కారు చర్యలు చేపట్టింది. 24 గంటలు ఆన్‌లైన్ ఇసుక బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఇదే సమయంలో.. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ) అధికారులు చర్యలు ప్రారంభించారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.రాష్ట్రంలో ప్రస్తుతం చాలాచోట్ల టీజీఎండీసీ ఇసుక రీచ్‌లను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఆయా రీచ్‌ల నుంచి ఇసుక సరఫరా అవుతోంది.గతంలో ప్రభుత్వ రీచ్‌లు, డంపింగ్ యార్డుల్లోని ఇసుక నిల్వల వివరాలను రోజూ మధ్యాహ్నం 12 గంటలకు ఆన్‌లైన్‌లో ఉంచేవారు. 12 తర్వాతే ఇసుక బుకింగ్‌కు అవకాశమిచ్చేవారు.ఈ విధానాన్ని మార్చుతూ.. 24 గంటల ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఒక లారీ నంబర్‌పై ఒకసారి ఆన్‌లైన్ బుకింగ్ చేసుకుంటే.. ఆ వాహనం అన్‌లోడ్ అయ్యాకే మళ్లీ డీడీ చెల్లించే సదుపాయం ఉండేది.ప్రస్తుతం ఒక లారీ నంబర్‌పై మూడు డీడీలు చెల్లించే అవకాశమిస్తున్నారు. కానీ.. 15 రోజుల్లోపే ఇసుక తీసుకెళ్లాలనే నిబంధన విధించారు. గోదావరి నది తీరం వెంట ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. గోదావరి నదితో పాటు కిన్నెరసాని, ముర్రేడు వంటి నదుల నుంచి ఇసుక యథేచ్ఛగా తరలుతోంది..స్థానికంగా ట్రాక్టర్ యజమానులు మాఫియాగా ఏర్పడుతున్నారు. నదులు, వాగుల నుంచి ఇసుకను డంప్‌లకు చేరవేస్తున్నారు. అక్కడ్నుంచి టిప్పర్ల ద్వారా వివిధ ప్రాంతాలకు తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు..అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు సైలెంట్‌గా ఉండటంపై ఆరోపణలు వపిస్తున్నాయి. భవన నిర్మాణాలు ఊపందుకోవడంతో ఇసుకకు డిమాండ్ పెరుగుతోంది. ఇదే అదునుగా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.అక్రమ రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 24 గంటలు ఆన్‌లైన్ ఇసుక బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రీచ్‌ల్లో అక్రమ ఇసుక దందాకు అవకాశం లేకుండా.. పోలీస్, రెవెన్యూ, టీజీఎండీసీ అధికారులతో ప్రత్యేక బృందాలను నియమించారు. ఈ టీమ్‌లు నిరంతరం రీచ్‌లను పర్యవేక్షిస్తాయి...ప్రభుత్వ తీసుకున్న ఈ తాజా నిర్ణయంతో.. ఇసుక తగినంత అందుబాటులోకి వస్తుందని అధికారులు చెబుతున్నారు. అటు ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందని అంటున్నారు.





## పాపం... దేవేందర్ గౌడ్?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
దేవేందర్‌గౌడ్ ఒకప్పుడు తెలుగు రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన బీసీ నేత. ఎన్టీఆర్ పిలుపుతో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి రాజ్యసభ సభ్యుడిగా సుదర్ఘ రాజకీయ అనుభవం ఉంది. ఎన్టీఆర్ కేబినెట్‌లో బీసీ మంత్రిగా, చంద్రబాబు క్యాబినెట్‌లో హోం మంత్రిపనిచేశారు. ఒక దశలో టీడీపీలో నంబర్ 2గా ఎదిగారు. కానీ ఓ తపుపడు నిర్ణయం అతడి రాజకీయ ప్రయాణానికి బ్రేక్ వేసింది. ఇక చంద్రబాబు నాయుకూడా దేవేందర్‌గౌడ్‌ను బాగా ఎంకరేజ్ చేశారు. 1988 నుంచి 2008 వరకు రాజకీయంగా ఎదురు లేకుండా ఉన్నారు. అయితే 2008లో దేవందర్‌గౌడ్ తీసుకున్న ఓ నిర్ణయం అతని రాజకీయ జీవితానికి శాపంగా మారింది. తెలంగాణ ఉద్యమం విషయంలో టీడీపీని వ్యతిరేకించి పార్టీకి రాజీనామా చేశారు.నవ తెలంగాణ పార్టీ స్థాపించారు. ఈ విషయంలో కేసీఆర్ దేవేందర్‌గౌడ్‌కు సారూప్యత ఉంది. కానీ, అది టీడీపీ నుంచి బయటకురావడం వరకే. కేసీఆర్ తెలంగాణ ఉద్యమంతో ఉవ్వెత్తున ఎగిసారు. రాష్ట్రం సాధించి తెలంగాణకు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి కూడా అయ్యారు. దేవేందర్‌గౌడ్, కేసీఆర్ లక్ష్యం ఒకటే అయినా కేసీఆర్ బానం సరైన దిశగా పయనించింది. దేవేందర్‌గౌడ్ బానం గురి తప్పింది. నవ తెలంగాణ పార్టీ విఫలమైంది. తర్వాత దేవేందర్‌గౌడ్ మరో తప్పు చేశారు. ఆయన పార్టీని ప్రజారాజ్యంలో విలీనం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటుకు పోటీ చేసి ఓడిపోయారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా ప్రజల నాటి పట్టుకోవడంలో విఫలమయ్యారు. ఆ తర్వాత తన తప్పు అర్థమైంది. దీంతో తప్పు ఒప్పుకుని టీడీపీలో చేరి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. తర్వాత అనారోగ్యంతో క్రియాశీల రాజకీయాలకు దూరమయ్యాడు.

ఇక చాలాకాలం తర్వాత దేవేందర్‌గౌడ్ మళ్లీ కనిపించారు. టీడీపీతో తన సహచరుడు అయిన రేవంత్‌రెడ్డిచేతుల మీదుగా తాను రాసిన విజయ తెలంగాణ బుక్ ఆవిష్కరింపచేశారు. తొందరపాటు నిర్ణయం కారణంగా రాజకీయాల్లో ఉత్థాన పథనాలకు దేవేందర్‌గౌడ్ ఒక ఉదాహరణ.ఇక నాడు టీడీపీలో దేవేందర్‌గౌడ్ నంబర్ 2గా ఉన్న సమయంలో అట్టడుగున ఉన్నవారు ఇప్పుడు మంత్రులు, ముఖ్యమత్రి అయ్యారు. రేవంత్‌రెడ్డి నాడు ఉనికిలోనే లేరు. ఇక ఎర్రబెల్లి దయాకర్ ఎమ్మెల్యేగా ఉన్నా పెద్దగా ప్రాధాన్యం లేదు. తలసాని ఉన్నా ఆయనకు ప్రాధాన్యం లేదు. కానీ అనేక మంది టీడీపీ నేతలు టీఆర్ఎస్, అలియాస్ బీఆర్ఎస్‌లో చేరారు. తర్వాత మంత్రులు అయ్యారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరి సీఎం అయ్యారు. మొత్తంగా సరైన సమయంలో నిర్ణయం తీసుకున్న కేసీఆర్, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. దేవేందర్‌గౌడ్ పొలిటికల్ కెరీర్ మాత్రం ముగిసింది.



## లడ్డూ వ్యవహారం.. ఇద్దరు కీలక నేతలకు నోటీసులు

**తిరుమల, తెలంగాణ ముచ్చట్లు :**
తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. ఇద్దరు టీటీడీ మాజీ ముఖ్యులకు నోటీసులు ఇవ్వాలనే ఆలోచనలో సిట్ ఉన్నట్లు తెలుస్తోంది. నెయ్యి టెండర్ ఖరారు బోలే బాబా డైరీకి సహకరించిన పాలక మండలి సభ్యులెవరు? అప్పటి ఈవో ఎవరు అనేదానిపై డీటేల్స్ సేకరించిందట. కొంతమంది కోసం ఉత్తరాఖండ్‌కు సిట్ సభ్యులు వెళ్లినట్టు సమాచారం.తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేశారన్న ఆరోపణలపై దర్యాప్తు వేగం పెంచింది సీబీఐ ఆధ్వర్యంలోని సిట్. గతంలో టీటీడీలో కీలకంగా వ్యవహరించిన ఇద్దరికి నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వైసీపీ హయాంలో టీటీడీలో పని చేసిన మాజీ ఈవో, గత పాలకమండలికి చెందిన ఓ వ్యక్తికి నోటీసులు జారీ కాబోతున్నాయట. కల్తీ నెయ్యి ఒప్పందాల్లో వీరిద్దరి పాత్రను సిట్ ప్రాథమికంగా నిర్ధారించుకున్నట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారం నుంచి తప్పించుకునే వీలు లేకుండా ముందు జాగ్రత్తగా నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్టు తెలిసింది. టీటీడీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించిన పాలకమండలి సభ్యుడు, అప్పటి టీటీడీ ముఖ్య అధికారితో అత్యంత సన్నిహితంగా ఉన్నట్లు గుర్తించింది. ఆ వ్యక్తి నెయ్యి సరఫరాకు సంబంధించిన డెయిరీల తరపున టీటీడీతో ఒప్పందాలు కుదర్చడంలో కీలక పాత్ర పోషించినట్టు సిట్ భావిస్తోంది. ఆ దిశగా వారి ఖాతాలను, జరిగిన లావాదేవీలను పరిశీలన చేస్తోంది.డెయిరీల నిర్వాహకులు-మధ్యవర్తులు-టీటీడీకి చెందిన అధికారుల మధ్య జరిగిన ఫోన్ కాల్ డేటాను సేకరించి విశ్లేషించే పనిలో పడింది సిట్. ఇదిలాఉండగా కేసు దర్యాప్తులో సిట్ అధికారులు ఆసక్తికరమైన విషయాన్ని గుర్తించారట. నెయ్యి నాణ్యం లేదని టీటీడీ ల్యాబ్ రిపోర్టు ఇచ్చినప్పటికీ, పాలకమండలికి చెందిన ఓ కీలక వ్యక్తి జోక్యం చేసుకున్నాడట.ఆ విభాగం నిపుణులతో నెయ్యి నాణ్యత బాగుందంటూ లిఖితపూర్వకంగా స్టేట్‌మెంట్ ఇప్పించాడని తెలుస్తోంది. దాని ఆధారంగా వెనక్కి పంపిన ట్యాంకర్లను తిరిగి రప్పించి నెయ్యి తీసుకున్నట్టు నిర్ధారించారట. అయితే ఆ నెయ్యికి టీటీడీ నుంచీ బిల్లులు బ్యాంకు ద్వారా కాకుండా నగదు రూపంలో చెల్లింపులు చేసినట్టు తెలిసింది.సిట్‌లో ఓ టీమ్ ఉత్తరాఖండ్ వెళ్లింది. భోలేబాబా డెయిరీలో దర్యాప్తు చేస్తోంది. కల్తీ నెయ్యికి సంబంధించి డెయిరీ, కొందరు ఉద్యోగుల ఇళ్లలో సోదాలు చేసింది. వీటి ద్వారా కీలక సమాచారం గుర్తించారని వార్తలు వస్తున్నాయి. ఈ డెయిరీలో పని చేస్తున్న 9 మందిని నిందితులుగా గుర్తించారు. సిట్ విషయం తెలియగానే వారంతా పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. వారు పట్టుబడితే కేసు క్లయిమాక్స్ కు రావడం ఖాయమని అంటున్నారు.ఫిబ్రవరి 9న కల్తీ నెయ్యి కేసులో నలుగురు నిందితులు రాజశేఖరన్, పొమిల్ జైన్, విపిన్ జైన్, వినయ్‌కాంత్ చావడాను సిట్ అరెస్ట్ చేసింది. ఈనెల 14న శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు నిందితులను విచారించేందుకు సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు.

# 19న బీఆర్ఎస్ కీలక భేటీ

**మెదక్, తెలంగాణ ముచ్చట్లు :**
అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్. ఆ తర్వాత ఫామ్ హౌస్‌కు ఆయన పరిమిత మయ్యారు. ఎవరైనా నేతలు, కార్యకర్తలు వస్తే వారితో కాసేపు ముచ్చటిస్తున్నారు. గడిచిన ఏడాది కాలంగా పార్టీ ఆఫీసుకు సైతం దూరమైన సందర్భాలు లేకపోలేదు. పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండడంతో కేసీఆర్ పనైపోయిందనే చర్చ జరుగుతోంది. కనీసం అసెంబ్లీకి కేసీఆర్ వచ్చి ప్రజా సమస్యలు ప్రస్తావించాలని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పినప్పటికీ బయటకు రాలేదు.ఫిబ్రవరి 19 నాటికి బీఆర్ఎస్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి కానుంది. ఈ క్రమంలో పార్టీ సిల్వర్ జూబ్లీవేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది ఆ పార్టీ. ఈ క్రమంలో అదే రోజు మాజీ సీఎం కేసీఆర్ సమావేశానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనికితోడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి ఏడాది పూర్తి అయ్యింది. రేవంత్ సర్కార్‌కు ఏడాది సమయం ఇవ్వాలని భావించారు కేసీఆర్. అన్నట్టుగానే ఆయన ఇచ్చిన డెడ్ లైన్ పూర్తి అయ్యింది. దీంతో కేసీఆర్ రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. రేవంత్ సర్కార్ ఏడాది పాలనపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.కేసీఆర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీనిపై నేతలు తలో విధంగా చర్చించుకుంటున్నారు. అధికారం పోయిన తర్వాత కారు పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిపై వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు తలుపు తట్టింది. న్యాయస్థానం తీర్పు తమకు అనుకూలంగా ఉంటుందని ఆ పార్టీ నేతలు లెక్కలు వేస్తున్నాయి. ఇక్కడే కొత్త సమస్య మొదలైంది. న్యాయస్థానం తీర్పు వచ్చేలోపు బీఆర్ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసే అవకాశాలున్నట్లు మరోవైపు వార్తలు వస్తున్నాయి.ఆ విషయాన్ని కాసేపు పక్కనబెడదాం. ఫిబ్రవరి 19న పార్టీ సమావేశం వల్ల కొత్త పిక్చర్ వస్తుందని ఆ పార్టీ భావిస్తోంది. ఆ రోజు సమావేశానికి రాని నేతలు మిగతా పార్టీలకు వెళ్లిపోవడం ఖాయమని అంటున్నారు. కచ్చితంగా కీలక నేతలంతా 19న మీటింగ్ కు వస్తారని అంటున్నారు. వచ్చే నేతలెవరు? రాకుండా ఉండేదెవరు? తెలుసుకునేందుకు హైకమాండ్ ఈ స్కెచ్ వేసిందని అంటున్నారు.నేతల భేటీలో ఎవరికి ఏయే విభాగాలను అప్పగించాలనే దానిపై ఓ క్లారిటీ రావచ్చని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ నేరుగా బయటకు రాకపోయినా, పార్టీని నడిపించేందుకు సలహాలు, సూచనలు ఇస్తారన్నది కొందరి మాట. తొలుత స్థానిక సంస్థల ఎన్నికలు మార్చి సెకండ్ వీక్ లో ఉంటుందని ఆ పార్టీ భావించింది. ఏప్రిల్ తర్వాత అని చెప్పడంతో సభలను సైతం వాయిదా వేయాలని భావిస్తోంది. పై అంశాలపై బుధవారం జరగనున్న పార్టీ సమావేశంలో ఓ కొలిక్కి రావచ్చని అంటున్నారు.



# ఫ్లై ఓవర్ల కింద గేమింగ్ జోన్స్...

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించిన సంగతి తెలిసిందే. చాలా ప్రాంతాల్లో కొత్తగా ఫ్లైఓవర్లు నిర్మించారు. కొన్ని ఏరియాల్లో అయితే కి.మీ పొడవునా వీటిని ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లైఓవర్ల కింద చాలా విశాలమైన స్థలాలు ఉన్నాయి. ప్రస్తుతం అవి నిరూపయోగంగా ఉండగా.. మల్టీ పర్పస్‌గా వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఎక్కువ వెడల్పు ఉన్న పైవంతెనలను జీహెచ్ఎంసీ అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటికే షేక్‌పేట ఫ్లైఓవర్‌ను క్రీడా మైదానంలా మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి.ప్రస్తుతం చాలా కాలనీలకు పార్కులు, ఆట స్థలాల కొరత ఉండగా.. దాన్ని కొంత వరకైనా భర్తీ చేసేందుకు.. ఫ్లైఓవర్ల కింద ఉండే స్థలాన్ని ఉపయోగించుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సీఎం సూచనల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు నగరంలోని ఫ్లైఓవర్లపై అధ్యయనం చేస్తున్నారు. ఎక్కడైతే మల్టీపర్పస్‌గా వినియోగించుకోవటానికి వీలుటుందో వాటిపై అధ్యయనం చేస్తున్నారు. షేక్‌పేట పైవంతెన మె?త్తం పొడవు 2.5కి.మీ కాగా, 24మీటర్ల వెడల్పుతో దీన్ని నిర్మించారు. 24 మీటర్ల వెడల్పుతో ఫ్లైఓవర్ కింద ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించారు. సీఎం ఆదేశాల మేరకు అక్కడ పార్కు, గేమింగ్ జోన్ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.ఇక ఆరాంఘర్-జూపార్కు కొత్త ఫ్లైఓవర్, జేఎన్‌టీయూ నుంచి మలేషియన్ టౌన్‌షిప్ ఫ్లైఓవర్, కొత్తగూడ కూడలి ఫ్లైఓవర్, లాలాపేట, నాగోల్, కామినేని కూడళ్ల ఫ్లైఓవర్లు కూడా చాలా ఎక్కువ వెడల్పుతో నిర్మించారు. వాటి కింద క్రీడా వసతులు కల్పించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలిస్తున్నారు. ఒకటో పిల్లరు నుంచి రెండో పిల్లరు మధ్య పచ్చదనానికి పాధాన్యం ఇస్తూ మొక్కలు, వాటి చుట్టూ కుర్చీలు, నడక మార్గం ఏర్పాటు చేస్తారు. రెండు, మూడో పిల్లర్ల మధ్య కార్లు, బైకులకు పార్కింగ్ వసతి కల్పిస్తారు. మూడు, నాలుగో పిల్లర్ల మధ్య యోగా సెంటర్, పిల్లల పార్కు, ఓపెన్ జిమ్ వంటివి ఏర్పాటు చేయనున్నారు. నాలుగు, ఐదో పిల్లర్ల మధ్య స్కేటింగ్ రింగ్, ఐదు, ఆరో పిల్లర్ల మధ్య బ్యాడ్మింటన్ కోర్టు, సీటింగ్ ఏరియా ఏర్పాటు చేస్తారు. ఆరు, ఏడో పిల్లర్ల మధ్య బాక్స్ క్రికెట్. ఏడు, ఎనిమిదో పిల్లర్ల మధ్య మొక్కలు, కుర్చీలు. ఏర్పాటు చేస్తారు. ఒకటో పిల్లరు నుంచి ఎనిమిదో పిల్లరును కలుపుతూ అంచుల్లో వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేస్తారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# కొలిపాక వెంకటస్వామికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**- బీసీ బహుజన సంక్షేమ సంఘం విజ్ఞప్తి**

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ,వరంగల్-నల్లగొండ-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న డా. కొలిపాక వెంకటస్వామిని గెలిపించాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఆయన మూడో వర్గంలోని వాడై బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారని, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజా సేవ కోసం ముందుకు వచ్చారని వివరించారు. ప్రభుత్వ వైద్యుడిగా పనిచేసిన వెంకటస్వామి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని, ముఖ్యంగా నిరుపేదలకు ఉచిత వైద్యం అందించడంతో పాటు, వైద్య విద్యార్థులకు బోధన చేసిన అనుభవం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పింఛను విధానంపై అనేక



పోరాటాల్లో భాగస్వామ్యం అయిన ఆయన, ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడతారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనను గెలిపించడం సమాజానికి మేలుకలిగే అంశమని, అన్ని వర్గాల వారు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆయన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు ఎదులాపురం బ్రహ్మాచారి పాల్గొన్నారు.





# పవిత్ర రమజాన్ మాసం ప్రారంభం

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**
ముస్లింలకు పరమ పవిత్రంగా భావించే రమజాన్ మాసం ప్రారంభం అయింది. ముస్లింలలో ఆనందోత్సహాలు నెలకొన్నాయి. సత్తుపల్లి లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో పవిత్ర రమజాన్ నెలకు స్వాగతం పలుకుతూ ముస్లిం సోదరి మణులతో కలిసి "దీని ఇజ్ తెమా " ఏర్పాటు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

# సర్వజ్ఞ విద్యార్థులకి బంగారు పతకాలు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మంలోని వీడివోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలయందు 2వ తరగతి చదువుతున్న విద్యార్థులు జి. కర్ణిక జి. త్రినయన్ రోలర్ స్కిటింగ్ కాంపిటీషన్‌లో ప్రతిభను చాటుకున్నరు. తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ వారు హైదరాబాద్ లో నిర్వహించిన 2వ తెలంగాణ ర్యాంకింగ్ ఓపెన్ రోలర్ స్కేటింగ్ చాంపియన్షిప్ 2024లో ఖమ్మం జిల్లా తరుపున సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు జి. కర్ణిక మరియు జి. త్రినయన్ బంగారు మరియు వెండి పతకాలు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ స్కేటింగ్ కాంపిటీషన్ లో బంగారు మరియు వెండి పతకాలతో అద్భుతమైన విజయం సాధించిన మా ప్రతిభావంతులైన క్రీడాకారులందరికీ నేను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. వారి అంకితభావం, కృషి మరియు క్రీడా స్ఫూర్తి మమ్మల్ని ఎంతగానో గర్వపడేలా చేశాయి. ఈ విజయాలు విద్యార్థుల నిబద్ధతకు మరియు మా సిబ్బంది అందించిన అద్భుతమైన శిక్షణకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా సర్వజ్ఞ మీ విజయాన్ని ఆశిస్తున్నది అని తెలియజేశారు. అలాగే డైరెక్టర్ శ్రీమతి కే. నీలిమ మాట్లాడుతూ సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు చదువుల్లో, ఆటల్లో, క్రమశిక్షణలో అన్ని రంగాలలో విజయాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ పవిత్ర ఉపాధ్యాయులు క్రీడాకారులకి అభినందనలు తెలియజేశారు.

# పలువురికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
ఖమ్మం మాజీ కార్పొరేటర్ మచ్చా నరేందర్ సతీమణి శోభారాణి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.బిఆర్ఎస్ నాయకుడు టేకులపల్లి పొదిల పాపారావు సతీమణి పార్వతి గుండెపోటుతో మంగళవారం మరణించగా వారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. సిపిఐ నాయకులు పుచ్చకాయల కృష్ణ మనవడు గీతాన్ష్ బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో మంగళవారం మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, టేకులపల్లి సొసైటీ చైర్మన్ నాగచంద్రారెడ్డి, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు,నాయకులు మోతరపు సుధాకర్,దేవభక్తిని కిషోర్, దొంగల తిరుపతి రావు, చిలకల వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, ప్రసాద్, శ్రీహరి,సురేష్ పాల్గొన్నారు.



# ఎంపీ సహకారంతో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం

**- వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి సహకారంతో వనపర్తి జిల్లా కేంద్రంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం మంజూరు అయినట్టు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి తెలిపారు. మంజూరి కోసం కృషిచేసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురావి కి వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . గ్రామీణ ప్రాంతాల్లోని యువత స్వయం ఉపాధిలో స్వావలంబన పొందేందుకు ప్రభుత్వం వనపర్తి జిల్లా కేంద్రంలో స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసినట్లు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే ఈ నిర్మాణానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్తిస్థాయిలో సహకారం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటుతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఈ కేంద్రంలో అందించే ప్రత్యేక శిక్షణతో యువకులకు వివిధ సంస్థలలో ఉపాధి కల్పన లభిస్తుందని ఎమ్మెల్యే చెప్పారు.ఈ శిక్షణ కేంద్రం వనపర్తి లో ఏర్పాటు అయ్యేందుకు పూర్తిస్థాయిలో సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దామోదర రాజనర్సింహ మరియు జిల్లా మినిస్టర్ జూపల్లి కృష్ణారావు కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండలంలో ఆత్మీయ పలకరింపు పర్యటన చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, ఆర్సి, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని అడసర్ల పాడు, కుంచపర్తి గ్రామాలలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మంగళవారం ఆత్మీయ పలకరింపు పర్యటన చేశారు.రావి జయకృష్ణ సోదరుడు రావి వెంకట్రామన్ వివాహ కార్యక్రమానికి సండ్ర హాజరై ఆశీర్వదించారు.సండ్రతో పాటు మద్దిరెడ్డి పుల్లారెడ్డి,రావి వెంకటేశ్వరరావు,శివ,వల్లభనేని సత్యనారాయణ, వల్లభనేని వెంకటేశ్వరరావు, సూరిబాబు,కొరకప్పు వెంకటేశ్వరావు, వల్లభనేని చిట్టిబాబు పాల్గొన్నారు.

# ఎంపీఓగా భూక్యా బాధ్యతలు స్వీకరణ

**సత్తుపల్లి,ఆర్సి, తెలంగాణ ముచ్చట్లు :**



ఖమ్మంజిల్లా కల్లూరు మండల ఎంపీఓగా భూక్యా రంజిత్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. వేంసూరు మండలం నుండి బదిలీపై కల్లూరుకు వచ్చారు.కల్లూరులో పని చేసిన ఎంపీఓ సురేష్ బాబు బదిలీపై తల్లాడ మండలానికి వెళ్లారు.భూక్యా రంజిత్ కుమార్ కు పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# తల్లిదండ్రులకు షష్టిపూర్తి వేడుక నిర్వహించిన కొడుకు , కూతుళ్లు



- **తల్లిదండ్రులకు షష్టిపూర్తి నిర్వహించడం వల్ల వారి శ్రమను గౌరవించవచ్చు, వారికి విశ్రాంతినివవచ్చు**
- **జీవితంలో సగం వయసు గడిచే ఘట్టం చాలా ముఖ్యమైనది**
- **వెల్టూర్ పెద్ద శ్రీనివాస్ రెడ్డి, అనసూయ, విపుల**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన భారత మాజీ సైనికుడు రంగాపురం చిన్నారెడ్డి, యశోదమ్మ దంపతులకు కొడుకు పెద్ద శ్రీనివాస్ రెడ్డి, కూతుళ్లు అనసూయ, విపుల తల్లి దండ్రులకు షష్టిపూర్తి వేడుకలు నిర్వహించారు. మంగళ వారం వెల్టూర్ గ్రామంలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులకుతో, బంధుమిత్రుల సమక్షంలో తల్లి దండ్రులకు షష్టిపూర్తి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కోట్ల రూపాయలు సంపాదించి తల్లిదండ్రులను అనాధ ఆశ్రమంలో చేరుస్తున్న ఈ రోజుల్లో... వెల్టూర్ పెద్ద శ్రీనివాస్ రెడ్డి, అనసూయ, విపుల సాధారణ కుటుంబంలో జన్మించి తల్లిదండ్రులకు షష్టిపూర్తి నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. తల్లిదండ్రులకు షష్టిపూర్తి నిర్వహించి తల్లిదండ్రుల ఆశీర్వాదాన్ని స్వీకరించారు. ఈ షష్టిపూర్తి కార్యక్రమాన్ని కుమారుడు శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి (కోడలు), కూతుళ్లు అనసూయ, విపుల, యశోదమ్మ సోదరులు జనార్దన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డిలు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని రంగపురం చిన్నారెడ్డి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యాదవుల కుల ఆరాధ్యదైవం శ్రీ లింగమంతుల స్వామి

- **లక్షలాదిగా తరలివచ్చి పెద్దగట్టు జాతరను విజయవంతం చేయాలి**
- **తెలంగాణ యాదవ సంఘం వ్యవస్థాపక జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్**
- **యాదవులు లక్షలాదిగా కుటుంబ సమేతంగా తరలిరావాలి**





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
యాదవుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరను భక్తి శ్రద్ధలతో విజయవంతం చేసేందుకు యాదవులు కుటుంబ సమేతంగా లక్షలాదిగా తరలిరావాలని "తెలంగాణ యాదవ సంఘం" వ్యవస్థాపక జిల్లా ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్ పిలుపునిచ్చారు. ఖమ్మంలో సోమవారం రాత్రి జరిగిన యాదవుల అత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని దురాజ్ పల్లిలో మరో కుంభమేళాను తలపించేలా, తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన శ్రీ లింగమంతుల పెద్దగట్టు జాతర తెలంగాణ యాదవ సంఘాల ఆధ్వర్యంలో యాదవుల పవిత్ర దైవమైన శ్రీ లింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతరను విజయవంతం చేసేందుకు ఖమ్మం జిల్లాలోని యాదవులు కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారి జాతరను విజయవంతం చేయాలని తెలంగాణ యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చింతల ఉపేందర్ యాదవ్, జిల్లా వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పరిటాల లింగరాజు యాదవ్ లు పిలుపునిచ్చారు. యాదవుల పవిత్ర దైవమైన శ్రీ లింగమంతుల స్వామి(పెద్దగట్టు) జాతరను యాదవులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు. రెండు సంవత్సరాల కొకసారి జరిగే ఈ జాతర ఫిబ్రవరి 16 నుండి 20వ తారీకు వరకు ఐదు రోజులపాటు ఘనంగా జరుగుతుందన్నారు. తెలంగాణలో పెద్దగట్టు జాతరకు సుమారు 20 లక్షల మంది పాల్గొంటారని, లక్షలాదిమంది యాదవులు మేకపోతుల బలిదానంతో ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ జాతరను అనాది నుండి యాదవులు వంశపారపర్యంగా క్రమం తప్పకుండా జరుపుకుంటామని తెలిపారు. పెద్దగట్టు జాతరలో శ్రీ లింగమంతుల స్వామి వారిని కొలుచుకుంటే అనుకున్న కోరికలు తీరుతాయని యాదవుల ప్రధాన విశ్వాసం అన్నారు. ఎంతోమంది యాదవులు, ఇతర ప్రజలు అటువంటి అనుభూతి పొందారని వారు పేర్కొన్నారు. ఈ జాతరకు కుటుంబ సమేతంగా పిల్లలతో వస్తున్న యాదవులకు, ఇతర ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించి, భద్రత, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ఎటువంటి అవాంఛనీయ, అసాంఘిక సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ అభివృద్ధి పరంగా పరుగులు పెడుతుంటే కేటీఆర్‌కు కడుపు మంట

**హనుమకొండ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
హనుమకొండ ఎస్సీ సెల్ కార్యాలయంలో అమనగల్‌లో కేటీఆర్ మాట్లాడిన వ్యాఖ్యలకు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక కడుపు మంటతో ఏం మాట్లాడుతున్నారో కేటీఆర్ గారికి అర్థం కావట్లేదు రైతుల గురించి మాట్లాడే అర్హత మీకు ఉందా రైతులకు ఎరువులు ఫ్రీగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పింది మీరు కాదా రైతులకు మద్దతు తెలుపకుండా రైతులను అరిగోశలు పెట్టింది మీరు కాదా వందల ఎకరాలకు గుట్టల కు రోడ్లకు పెట్రోల్ పంపులకు చెట్లకు రైతుబంధు ఇచ్చి ప్రజల దనాన్ని పేద రైతులకు కాకుండా బడా బాబులకి ఇచ్చి ప్రజాధనాన్ని లూటీ చేసిన మీరు రైతుల గురించి మీరు మాట్లాడుతున్నారా ? పేదలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసైన్డ్ భూములను గుంజుకున్నా చరిత్ర మీది డాక్టర్ రామకృష్ణ మండిపడ్డారు.



## పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
బర్డ్ ఫ్లూ విజృంభిస్తున్నది. ఇప్పటికే ఏపీలో లక్షలాది కోళ్లు చనిపోయాయి. పౌల్ట్రీ రైతులకు కోట్లల్లో నష్టం వాటిల్లింది.. బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న నేపథ్యంలో చికెన్ తినొద్దని ప్రభుత్వాలు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో ఓ వ్యక్తిలో బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించడంతో.. రెండు తెలుగు రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఆంధ్ర సరిహద్దుల్లో నుంచి కోళ్లను తెలంగాణలో కిరానివ్వకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో చికెన్ అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. మొన్నటిదాకా కిలో చికెన్ ధర 230 నుంచి 250 వరకు పలకగా.. ఇప్పుడు అది 150 కి పడిపోయింది. దీంతో పౌల్ట్రీ సంస్థలు దారుణంగా నష్టపోతున్నాయి. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో చికెన్ కు డిమాండ్ అమాంతం పడిపోయింది. అయితే బర్డ్ ఫ్లూ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు హైదరాబాదులో దాడులు చేయడం మొదలుపెట్టారు. హైదరాబాదులోని రసూల్ పుర అన్నా నగర్ ప్రాంతంలో అధికారులు తనిఖీలు నిర్వహించగా దిమ్మ తిరిగిపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తనిఖీల్లో పాల్గొన్న అధికారులు ముక్కు మూసుకోవాల్సి వచ్చింది. హైదరాబాద్ నగరంలో విస్తారంగా రెస్టారెంట్లు, హోటళ్లు ఉంటాయి. వీటన్నింటికీ పాతబస్తీలోని కొన్ని ప్రాంతాల నుంచి చికెన్ సరఫరా అవుతున్నది. చికెన్ కు ప్రస్తుతం డిమాండ్ తగ్గడంతో.. దానిని క్యాష్ చేసుకోవడానికి చికెన్ సప్లయర్స్ సరికొత్త మార్గాన్ని అన్వేషించారు. తక్కువ ధరకు కోళ్లను కొని.. వాటి మాంసాన్ని నిలువ చేయడం మొదలుపెట్టారు. ఇలా నిల్వచేసిన మాంసాన్ని హైదరాబాద్ నగరంలోని వివిధ రెస్టారెంట్లకు, హోటళ్లకు సరఫరా చేస్తున్నారు.. అయితే దీనిపై సమాచారం అందడంతో అధికారులు రసూల్ పుర ప్రాంతంలోని అన్నా నగర్ లో తనిఖీలు నిర్వహించారు. వారు తనిఖీలు నిర్వహించగా ఐదు క్వింటాళ్ల కుళ్ళిన చికెన్ కనిపించింది. పైగా ఆ చికెన్ తీవ్రమైన దుర్వాసన వస్తున్నది. దీంతో షాక్ కు గురికావడం అధికారుల వంతు అయింది. బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చికెన్ తక్కువ ధరకు దొరుకుతున్న నేపథ్యంలో.. రెస్టారెంట్లకు పాత రేటుకే సప్లయర్స్ అమ్ముతున్నారు. పైగా తక్కువ ధరకు కోళ్లను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసి.. వాటిని వధించి ఇలా చికెన్ నిల్వ చేస్తున్నారు. బ్రాయిలర్ చికెన్ ఎక్కువ కాలం నిల్వ ఉండదు. దానిని నిల్వ ఉంచాలంటే రసాయనాలు వాడాల్సి ఉంటుంది. అలాంటి పనిని కొంతమంది సప్లయర్స్ చేస్తున్నారు. అయితే వారి దుర్మార్గం ఇప్పుడు ఇలా అధికారులతో వెలుగులోకి వచ్చింది.. ఇప్పుడు మాత్రమే కాదు.. గతంలోనూ ఈ ప్రాంతంలో ఇలానే కుళ్ళిన చికెన్ నిలువ చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నాడు అధికారులు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకున్నారు. కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ సప్లయర్స్ తమ ధోరణి మార్చుకోవడం లేదు. అడ్డగోలుగా దోచుకోవడానికి ఇలా కుళ్ళిన చికెన్ అమ్ముతూ.. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు.

## ఉపాధ్యాయలకు అండగా ఉంటా

మొదటిపేజీ తరువాయి
పరుగులు పెడుతోందన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయలకు అండగా ఉంటామని.. సమస్యల పరిష్కారానికి కొట్లాడతామని స్పష్టం చేశారు. కులాన్ని విస్మరించలేమని.. కుల గణన జరగాలన్నారు. కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే అధికారికంగా లెక్కలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బూమరాంగ్ అవుతోందన్నారు. 2011 జనాభా లెక్కలకు ఇప్పటి లెక్కలకు పొంతన లేకుండా చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని.. డ్రామా కంపెనీలా చేయవద్దని హితవుపలికారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ కడియం కావ్య

మొదటిపేజీ తరువాయి
కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం, వరంగల్‌ను అన్ని రంగాల్లో హైదరాబాద్‌కు ధీటుగా అభివృద్ధి చేయాలని కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ కేటాయింపులు కూడా దానికి అనుగుణంగానే ఉంటాయని వెల్లడించారు. వరంగల్‌ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం స్పష్టం చేయగా, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఇతర ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

- విద్యా వ్యవస్థ బాగుపడితేనే రాష్ట్రం బాగుపడుతుంది
- ఉద్యమ స్ఫూర్తి ఉన్న వారిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నుకుంటేనే సమస్యలు పరిష్కరించబడతాయి
- వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
విద్యా వ్యవస్థ బాగుపడితేనే ఆ రాష్ట్రం బాగుపడుతుందని, తరగతి గదిలో విద్యార్థిని తీర్చిదిద్ది ఈ దేశ ఉత్తమ పౌరులును చేసే ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు అని, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాటుపడే ఉద్యమ స్ఫూర్తిగల వ్యక్తులను ఎన్నుకోవాలని వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కార్యకర్త స్థాయి నుండి టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశానన్నారు. విద్యా పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా కన్వీనర్ గా పనిచేస్తూ.. ప్రొఫెసర్ హరగోపాల్ తో కలసి అఖిలభారత విద్యా పోరాట యాత్ర చేశానన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యావంతుల వేదిక ఉపాధ్యాయ జేఏసీలో పనిచేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందినప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమాల్లో కొనసాగుతున్నన్నారు. గత 40 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ ఉద్యమంలో అన్ని సమస్యల పట్ల అవగాహన ఉన్నవాడిగా... కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసేందుకు, స్పెషల్ టీచర్స్ కు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరి చేయించేందుకు, అన్ని యాజమాన్యాలలో ఉన్న పాఠశాలలను ఒకే ఎడ్యుకేషన్ బోర్డు కిందికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గత పది సంవత్స రాలుగా విద్యావ్యవస్థ కుంటుపడిందని, కస్తూరిబా, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని, అందులో పని చేసే సిబ్బందికి బేసిక్ జీతాలు లేవని, హెల్త్ కార్డులు లేవని, వారి జీతం 10వ తారీకు తర్వాతనే పడటం బాధాకరం అన్నారు. వాటన్నింటి సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా పనిచేస్తానన్నారు. ప్రొఫెసర్ కోదండరాం చొరవతో ప్రభుత్వంచే 25వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ కల్పించారు. భవిష్యత్తులో ప్రొ ఫెసర్ కోదండరా ం సహకారంతో ఉపాధ్యాయ సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ఎన్నికల్లో నిలబడుతున్నారని, ఓటుకు నోటు, దావత్ లు ఇచ్చి ప్రలోభాలకు గురి చేస్తున్నారని, లక్షలు ఖర్చు చేసి మంది మార్బలంతో నామినేషన్లు వేస్తున్నారు అటువంటి వారిని నమ్మొద్దని బుద్ధజీవులైన ఉపాధ్యాయులు, ఆచార్యులు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఫిబ్రవరి 27న జరగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఆశీర్వదించాలని పనాల గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ వి. బాబు, ఖమ్మం జిల్లా నాయకులు జంగిపల్లి రవి, బి ప్రసాద్, లేళ్ల నరసింహారావు, సర్దార్, దేవదాస్, రాజేందర్, నాగేశ్వరావు, నల్గొండ జిల్లా నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్ష





**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
వరంగల్ జిల్లాలోని 75 ప్రభుత్వ సంక్షేమ శాఖల గురుకులు, వసతి గృహాల్లో వినూత్నంగా విద్యార్థుల డార్మెటరీల్లో ఫిర్యాదుల పెట్టె అమార్చే పద్ధతిని తీసుకొచ్చి, చలికాలంలో వేడి నీరు అందించడం, తరుచూ గురుకులాలను, పాఠశాలలను సందర్శిస్తూ.. విద్యార్థుల సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని. దీని ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య, మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారం, మౌలిక వసతులు కల్పించ బడుతున్నాయని, గురుకులాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తిస్తున్నారని కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివరించగా చీఫ్ సెక్రెటరీ కలెక్టర్‌ను అభినందించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలు కలెక్టరేట్ విసి సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు. రైతు భరోసాపై మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతున్నదని, ప్రజాపాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని సరిచేసే అవకాశం పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. సాగునీటి సరఫరాపై సీఎస్ మాట్లాడుతూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై సిఎస్ సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా పథకాలు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలోని అన్ని ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వ్యవసాయ రబీ సీజన్ లో 2 లక్షల 28 వేల ఎకరాలు సాగు చేయడం జరిగిందని, రైతు భరోసా క్రింద లక్ష 63 వేల మందికి గాను 91 వేల రైతులకు వాటి ఖాతాల్లో డబ్బుకు జమ చేయడం జరిగిందని, సి ఎస్ సూచనల మేరకు ఈ ఈ స్థాయి లో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ, పోలీసు విభాగాలను సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్రమం గా ఫీడర్ చేసే వారిని అడ్డుకుంటూ చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలోని జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తరచుగా తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత, విద్య బోధన మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారుఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ మధుసూదన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, రాహుల్ కులాల కుంపట్లు?

మొదటిపేజీ తరువాయి
నుంచి మాట్లాడటం లేదు. బీజేపీ, కాంగ్రెస్ వ్యూహాత్మకంగానే ఈ టాపిక్ అందుకున్నాయని బీఆర్ఎస్ అనుమానిస్తోంది. ప్రధాని నరేంద్రమోదీది బీసీ కులం కాదని ఆయనది అగ్రకులమని అయినప్పటికీ తనను తాను బీసీగా చెప్పుకుని రాజకీయ లబ్ధిపొందుతున్నారని కాం గ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై వారు కాంగ్రెస్ పార్టీ నేతలు వరుసగా స్పందిస్తున్నారు. మోదీ కులాన్ని రాజకీయంగా చర్చకు పెడుతున్నారు. వీరు మోదీని విమర్శిస్తే బీజేపీ నేతలు ఊరకనే ఉండే అవకాశం లేదు. వారు కూడా ఘాటుగా స్పందిస్తున్నారు. రాహుల్ గాంధీని టార్గెట్ చేసి ఆయనది .. ఏ కులం, ఏ మతం అని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ గాంధీ కులమతాలపై బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ పార్టీ గట్టిగానే కౌంటర్ ఇస్తోంది. దేశవ్యాప్తంగా కులగణన చేసి .. ఆ ఫాంతో రాహుల్ గాంధీ ఇంటికి వెళ్తే ఏ కులమో తెలుస్తుందని కొంత మంది నేతలు సెటైర్లు వేస్తున్నారు. జగ్గారెడ్డి అయితే నేరుగా స్పందిస్తున్నారు. రాహుల్ గాంధీ బ్రాహ్మణ కులానికి చెందిన వ్యక్తి అని.. హిందువు అని చెబుతున్నారు. అయితే బీజేపీ మాత్రం రాహుల్ ఇల్లీగల్లీ కన్వెర్టడ్ గాంధీ అని విమర్శలు చేస్తోంది. ఈ రెండు పార్టీల మధ్య తమ అగ్రనేతల, కుల మతాలపై చర్చ మాత్రం తెగడం లేదు. ఈ కుల, మతాల చర్చలోకి భారత రాష్ట్ర సమితి రాలేదు. అయితే ఈ రెండు జాతీయ పార్టీలు కుట్రపూరితంగా కుమ్మక్కు రాజకీయా లు చేసి కుల, మతాలపై చర్చలు పెడుతున్నారని.. తెలంగాణ ప్రజా సమస్యలను చర్చకు రానివ్వడం లేదని ఆరోపిస్తున్నారు. రాహుల్, మోదీలది ఏ కులం, ఏ మతమయితే ఏంటని.. తెలంగాణలో అమలు చేయా ల్సిన హామీలను మలు చేయాలని కవిత డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో ప్రజావ్యతిరేకత కాంగ్రెస్ పై పెరుగుతూంటే..దాన్ని చర్చకు రానివ్వకుండా బీజేపీ సహకరిస్తోందని బీఆర్ఎస్ అనుమానిస్తోంది. అందులో రాజకీయం ఉందో లేదో కానీ.. ఇప్పటికే బీజేపీ, కాంగ్రె స్ మధ్యనే తెలంగాణ పొలిటికల్ వార్ ఫిక్సయింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి సుందర్ రాజ్‌ను గెలిపించుకుందాం

**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు :**
నర్సంపేట పట్టణంలోని విజ్ డమ్ హైస్కూల్ లో పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ హాజరై కరపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొం డ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు కోసం బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ సంక్షేమ సంఘం మండల, గ్రామ నాయకులు మీ గ్రామాలలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి బీసీ ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ విజ యం కోసం కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్య దర్శి చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మారపాక రమేష్ లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# చాంపియన్స్ ట్రోఫీలో ఇక దబిడి దిబిడే..!




**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**
చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు రెడీ అయ్యింది. దుబాయి వేదికగా బంగ్లాదేశ్‌తో గురువారం తొలి మ్యాచ్ జరుగనున్నది. ఆటగాళ్లు ముమ్మరం ప్రాక్టీస్ చేస్తున్నారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ ఫామ్ భారత్‌కు కీలకం. ఈ క్రమంలో ముమ్మరంగా ప్రాక్టీస్ చేశాడు. రెండో సెషన్‌లో ప్రాక్టీస్‌లో భారీ షాట్లు ఆడడంపై దృష్టి పెట్టాడు. చాంపియన్స్ ట్రోఫీలో వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తున్నది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ కేఎల్ రాహుల్ కీపర్‌గా చేశాడు. సిరీస్ ముగిసిన తర్వాత హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ సైతం.. కేఎల్ రాహుల్ చాంపియన్స్ ట్రోఫీలో కీపర్‌గా బాధ్యతలు స్వీకరిస్తాడని తెలిపాడు. ఇంగ్లాం డ్‌తో జరిగిన సిరీస్‌లో మూడు మ్యాచుల్లో రాహుల్‌కు తుదిజట్టులో స్థానం దొరికింది. ప్రాక్టీస్ సెషన్‌లో దూకుడుగా షాట్లు ఆడడం పైనే దృష్టి పెట్టారు. మరో వైపు రిషబ్ పంత్ సైతం తుది జట్టులో సంపాదించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో 29 బంతుల్లో 40 పరుగులు చేసిన రాహుల్ దాదాపు ప్రతి బంతిలోనూ సిక్సర్లు కొట్టడం ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. రాహుల్ ఐదు, ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో భారీ షాట్స్ ఆడేందుకు ప్రయత్నించాడు. ఇటీవల శ్రేయాస్ అయ్యర్ సైతం బ్యాటింగ్‌లో దూకుడు పెంచాడు. ఇంగ్లాండ్‌పై సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన ఓపెనర్ శుభ్‌మాన్ గిల్ ఫుల్ ఫామ్‌లో కొనసాగుతున్నాడు. అద్భుతమైన డ్రైవ్‌లు, పుల్ సహా అద్భుత షాట్లు ఆడాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో 119 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ఫామ్‌లోకి తిరిగి వచ్చిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ సైతం తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. విరాట్ కోహ్లీ సైతం ముమ్మరంగా ప్రాక్టీస్ చేశాడు. ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో హాఫ్ సెంచరీతో ఆకటు ్టకున్నాయి. ఆదివారం శిక్షణ సమయంలో హార్దిక్ పాండ్యా వేసిన బంతి షాట్ ఆడబోగా.. రిషబ్ పంత్ మోకాలికి తాకింది. దాంతో వికెట్ కీపింగ్, ఫీల్డింగ్ ప్రాక్టీస్‌కు వచ్చిన సమయంలో.. బ్యాటింగ్‌లో ఆలయ కనిపించలేదు. అయితే, రిషబ్ పంత్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ ఎలా ఉపయోగించకుంటుందనేది చర్చనీయాంశంగా మారింది. స్పెషలిస్ట్ కీపర్‌గా రాహుల్ తుది జట్టులోకి వస్తే.. పంత్‌ను స్పెలిష్ట్ బ్యాట్స్‌మెన్‌గా తీసుకుంటారా? లేదంటే ఇంగ్లాండ్‌తో సిరీస్ తరహాలోనే బెంచ్‌కే పరిమితమవుతాడా? వేచి చూడాల్సిందే..



## స్వదేశానికి భారత బౌలింగ్ కోచ్..!

**న్యూఢిల్లీ తెలంగాణ ముచ్చట్లు, :**
చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ జలక్ తగిలింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్.. తన స్వదేశానికి వెళ్లాడు. దుబాయ్ నుంచి అతను .. దక్షిణాఫ్రికాకు పయనం అయ్యాడు. మోర్కల్ తండ్రి కన్నుమూశాడు. దీంతో అంత్యక్రియల్లో పాల్గొనేందుకు అతను స్వదేశానికి వెళ్లినట్లు తెలుస్తోంది. సోమవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు బౌలింగ్ కోచ్ మోర్కల్ హాజరుకాలేదు. మోర్కల్ మళ్లీ ఎప్పుడు జట్టుతో కలుస్తాడన్న క్లారిటీ లేదు. అతను లేకపోవడం వల్ల చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరి 20వ తేదీన బంగ్లాదేశ్‌తో ఇండియా తొలి మ్యాచ్ ఆడనున్నది. మూడు వారాలు సాగి చాంపియన్స్ ట్రోఫీ శనివారం నుంచి ప్రారంభంకానున్నది. కరాచీలో పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ఉంటుంది. ట్రోఫీ కోసం మొత్తం 8 జట్లు పోటీపడుతున్నాయి. ఇండియా తన మ్యాచుల్ని దుబాయ్‌లో ఆడనుండగా, మిగితా జట్లు పాక్ వేదికల్లో పోటీపడనున్నాయి. 2017లో చాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ గెలుచుకున్నది. 8 ఏళ్ల తర్వాత మళ్లీ సీటీ టోర్నీ నిర్వహిస్తున్నారు.



## లోటును భర్తీ చేస్తాడా?

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**
ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ముందే పేస్ దళపతి బుమ్రా గాయం కారణంగా దూరమవడంతో టీమిండియాకు గట్టి ఝలక్ తగిలినట్టయింది. ప్రాథమిక జట్టులో బుమ్రా పేరును చేర్చినా వెన్నునొప్పితో బాధపడుతుండడంతో అతడికి విశ్రాంతినివ్వడమే మేలని బీసీసీఐ భావించింది. దీంతో ఇప్పుడు బౌలింగ్ భారమంతా వెటరన్ స్టార్ పేసర్ మహ్మద్ షమిపై పడింది. మరిప్పుడు కీలకమైన ఈ టోర్నీలో బుమ్రా లోటును భర్తీ చేస్తూ షమి జట్టుకు అండగా నిలుస్తాడా?రెండేళ్ల క్రితం భారత్‌లో జరిగిన వన్డే వరల్డ్‌కప్ తర్వాత గాయం కారణంగా షమి ఏడాదిపాటు క్రికెట్‌కు దూరమయ్యాడు. గతేడాది చివర్లో దేశవాళీతో మళ్లీ బంతి పట్టిన షమి.. ఆ టోర్నీల్లో అద్భుత ప్రదర్శనతో సత్తా చాటాడు. అంతేకాదు.. ఇటీవల జాతీయ జట్టులోకి పునరాగమనం చేసి ఇంగ్లండ్‌తో సిరీసలోనూ ఆకట్టుకున్నాడు. అయితే బుమ్రా లేని వేళ.. జట్టు 12 ఏళ్ల చాంపియన్స్ ట్రోఫీ కలను నెరవేర్చడంలో షమి కీలకంగా వ్యవహరిస్తాడా? అనే సందేహం అందరి మదిలోనూ ఉంది. కానీ, షమి ప్రదర్శనపై అనుమానాలు అవసరం లేదనీ, అతడు కచ్చితంగా మెగా ఈవెంట్‌లో సత్తా చాటుతాడని టీమిండియా మాజీ పేసర్ లక్ష్మీపతి బాలాజీ విశ్వాసం వ్యక్తం చేశాడు. అపార అనుభవమున్న షమి.. కచ్చితంగా బుమ్రాను మరిపిస్తాడన్నాడు. 'వాస్తవానికి షమి 2019లోనూ, అలాగే చివరి వన్డే వరల్డ్‌కపలోనూ బుమ్రాకు మించి ప్రదర్శన కనబర్చాడు. అన్ని ఫార్మాట్లలోనూ బుమ్రా చాంపియన్ బౌలర్.కానీ బుమ్రా జట్టులోకి రాకముందు భారత బౌలింగ్‌ను షమినే ముందుకు నడిపించిన విషయం గుర్తుంచుకోవాలి. భారత్ విశేషంగా రాణించాలంటే.. షమి కొత్త బంతితో తొలి ఆరు ఓవర్లలో ప్రభావం చూపాల్సి ఉంటుంది. గాయం నుంచి కోలుకున్నాక అతడి బౌలింగ్‌లో వేగం స్వల్పంగా తగ్గిన మాట వాస్తవం. కానీ షమి తన మణికట్టు సహాయంతో వైవిధ్యమైన బంతులను వేయగలడు. అతడి సీమ్‌ను అంచనా వేయడం బ్యాటర్లకు అంత సులువు కాదు. దుబాయ్‌లో పరిస్థితులు కూడా భారత్‌లో మాదిరే ఉంటాయి. కాబట్టి షమి ప్రణాళికలకు తగ్గట్టు బౌలింగ్ చేస్తే చాలు' అని బాలాజీ సూచించాడు. షమి బాధ్యత వికెట్లు తీయడమే కాదని, జట్టులో యువ పేసర్లు అర్ష్‌దీప్, హర్షిత్ రాణాలకు మార్గనిర్దేశకుడిగా ఉండాల్సిన అవసరం ఉందన్నాడు.

## భారత ప్లేయర్లకు గుడ్ న్యూస్..



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**
ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ (2025) ప్రారంభానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉంది. ఈ క్రమంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి టీం ఇండియా ఆటగాళ్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు భారత ఆటగాళ్ల భార్యలు లేదా వారి కుటుంబ సభ్యులు కూడా వారితోనే ఉండ వచ్చని వెల్లడించింది. దీంతో టీం ఇండియా ఆటగాళ్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మ, రోహిత్ శర్మ భార్య రితికా సజ్దేహ్‌లకు ఇది శుభవార్త అని చెప్పవచ్చు. మాములుగా అయితే టోర్నమెంట్ ఆడే సమయంలో ఆటగాళ్ల కుటుంబాలు వారితో ఉండకూ డదనే నిబంధన ఉంది. ఈ ప్రకటన నేపథ్యంలో ఆటగాళ్ల భార్య లేదా వారి కుటుంబంలోని ఎవరైనా సభ్యుడు మైదానంలో కూర్చుని ఛాంపియన్స్ ట్రోఫీని ఆస్వాదించవచ్చు. ఇటీవలే బీసీసీఐ దీనిని నిషేధించింది. ఫిబ్రవరి 20 నుంచి 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారతదేశం తన ప్రయాణాన్ని మళ్లీ ప్రారంభించనుంది. నివేదికల ప్రకారం ఈ నిర్ణయంతో కొన్ని షరతులు కూడా విధించినట్లు తెలుస్తోంది. మొదటి షరతు ఏమిటంటే, ఆటగాళ్ళు తమ కుటుంబ సభ్యులను ఒక మ్యాచ్ కోసం మాత్రమే తమతో తీసుకురావచ్చు.దీని అర్థం కుటుంబ సభ్యులు టోర్నమెంట్ సమయంలో అన్ని మ్యాచ్‌లకు హాజరు కాలేరు. కానీ ఒక మ్యాచ్‌కు మాత్రమే హాజరు అవుతారు. ఇది కాకుండా కుటుంబ సభ్యుల అన్ని ఖర్చులు ప్రయాణం, జీవన వ్యయాలు, ఇతర ఖర్చులు కూడా ఆటగాళ్లే స్వయంగా భరించాలి. బీసీసీఐ నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతే కుటుంబ సభ్యుల సందర్శన జరుగుతుందని బీసీసీఐ చెబుతోంది. ప్రతిదీ సరైన పద్ధతిలో జరిగేలా చూసుకోవడం దీని ఉద్దేశం.ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19న ప్రారంభం కానుంది. కానీ టీం ఇండియా ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తన ఆటను ప్రారంభించనుంది.

ఆ తర్వాత ఫిబ్రవరి 23న టీం ఇండియా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరగనుంది. అయితే ఈ మ్యాచ్‌లో ఆటగాళ్ల కుటుంబాలు కనిపిస్తాయా లేదా అనేది ప్రస్తు తం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో దుబాయ్‌లో జరిగే టోర్నమెంట్ సందర్భంగా ఆటగాళ్లు తమ కుటుంబ సభ్యులను ఎన్ని మ్యాచ్‌లకు తీసుకువస్తారో చూడాలి మరి. ఆటగాళ్ల మానసిక, భావోద్వేగ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం ద్వారా ఆటగాళ్లు మానసికంగా సిద్ధంగా ఉండటంలో సహాయకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

## విరాట్ కోహ్లీ ముందు 5 రికార్డులు.. బ్రేక్ చేస్తాడా..



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ న్యూస్ :**
భారత స్టార్ క్రికెటర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ రేపటి (ఫిబ్రవరి 19) నుంచి మొదలయ్యే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ (2025లో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమయ్యాడు. అయితే ఈ టోర్నీలో కోహ్లీ అనేక రికార్డులు బ్రేక్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. 297 వన్డే మ్యాచ్‌లలో 13,963 పరుగులు చేసిన విరాట్, ఈ టోర్నీలో మరిన్ని రికార్డులను దక్కించుకునే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.

ప్రస్తుతం కోహ్లీ వన్డే క్రికెట్‌లో 14,000 పరుగుల మార్కుకు చాలా దగ్గరగా ఉన్నాడు. ప్రస్తుతం 13,963 పరుగులు చేశాడు. ఈ క్రమంలో ఛాంపియన్స్ ట్రోఫీలో మరో 37 పరుగులు సాధిస్తే, వన్డేలో అత్యంత వేగంగా 14,000 పరుగులు సాధించిన ఆటగాడిగా విరాట్ అరుదైన ఘనతను దక్కించుకుంటాడు. ఇప్పటికే 14,000 పరుగుల మార్కును సచిన్ టెండూల్కర్ (359 వన్డే మ్యాచ్‌లు), కుమార్ సంగక్కర (402 వన్డే మ్యాచ్‌లు)లలో సాధించారు. కానీ కోహ్లీ ప్రస్తుతం 285 ఇన్నింగ్స్‌లలోనే 13,963 పరుగులు చేయడం విశేషం. 2008లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో 27,381 పరుగులు చేసి, ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో మరో 103 రన్స్ చేస్తే, విరాట్ రికీ పాంటింగ్‌ను అధిగమిస్తాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో మూడో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలుస్తాడు. పాంటింగ్ 27,483 పరుగులతో ఈ రికార్డును కలిగి ఉన్నాడు. 2009లో భారత జట్టు తరపున ఛాంపియన్స్ ట్రోఫీలో అరంగేట్రం చేసిన కోహ్లీ, ఇప్పటివరకు 13 మ్యాచ్‌లలో 529 పరుగులు సాధించాడు. ప్రస్తుతం యాక్టివ్ ప్లేయర్లలో విరాట్ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ఉన్నాడు. ఈ టోర్నీలో కనీసం 263 పరుగులు చేయగలిగితే, అతను వెస్టిండీస్ మాజీ కెప్టెన్ క్రిస్ గేల్ (791 పరుగులు) రికార్డును అధిగమించి, ఛాంపియన్స్ ట్రోఫీలో అన్ని సమయాల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలుస్తాడు. 13 ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లలో కోహ్లీ 5 హాఫ్ సెంచరీలు చేశాడు. ఈ టోర్నీలో విరాట్ మరో రెండు హాఫ్ సెంచరీలు చేస్తే, అతను రాహుల్ ద్రవిడ్ 6 హాఫ్ సెంచరీల రికార్డును అధిగమించి, ఈ టోర్నీలో అత్యధిక హాఫ్ సెంచరీలు సాధించిన ఆటగాడిగా నిలుస్తాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయంతో కోహ్లీ ఐసీసీ టోర్నమెంట్‌లలో అత్యధిక ట్రోఫీలు గెలుచుకున్న ఆటగాడిగా నిలిచే అవకాశం ఉంది. ఎందుకంటే ఇప్పటివరకు కోహ్లీ 2011లో వన్డే ప్రపంచకప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ, 2024లో టీ20 ప్రపంచకప్, 2008లో అండర్ 19 ప్రపంచకప్‌ను గెలుచుకున్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ 3 వన్డే ప్రపంచకప్‌లను (1999, 2003, 2007), రెండు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిళ్లను (2006, 2009) గెలిచాడు. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. భారత జట్టు తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ తర్వాత కోహ్లీ ఫామ్‌లో కొంత ఇబ్బందులకు గురైనప్పటికీ, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో తిరుగులేని ప్రదర్శన చూపే అవకాశాలు ఉన్నాయని అంటున్నాయి క్రీడా వర్గాలు. దీంతో అనేక మంది క్రీడాభిమానులు విరాట్ రికార్డులపై బెట్టింగ్స్ చేయడం మొదలుపెట్టారు.

# 'ఛావా' సెలబ్రేషన్స్.. కట్రీన ప్రశంసలు





తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :

గుర్రంపై వచ్చి బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ హీరోగా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన'ఛావా' చిత్రం ప్రేక్షకుల హృదయాల్ని కదిలించింది. చిన్న పిల్లల్ని సైతం కంటతడి పెట్టించింది. ప్రస్తుతం ఎక్కడా చూసినా ఇదే టాపిక్ నడుస్తోంది. ఈ సినిమా సక్సెస్‌పై హీరో విక్కీ స్పందించారు. "ప్రపంచంలో ప్రతి ఇంటికీ ఈ చిత్రం చేరాలని కోరుకుంటున్నారన్నారు. ఇదిలా ఉండగా నాగ్‌పుర్‌లో ఓ అభిమాని ఈ సినిమాను సెలబ్రేట్ చేసుకున్న తీరు అందరినీ ఆకర్షిస్తోంది. సినిమా పూర్తికాగానే ఏకంగా గుర్రంపై శంభాజీ వేషధారణ లో స్క్రీన్ ముందుకువచ్చి కనిపించాడు. ఇది చూసిన వారంతా జై శంభాజీ మహారాజ్ అంటూ నినాదా లు చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. ఛావా చిత్రాన్ని చిన్నా, పెద్ద తేడా లేకుండా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమాను చూసిన ఓ చిన్నారి చేసిన నినాదా ంలు అందరిలో భావోద్వేగాన్ని నింపాయి. శంభాజీ మహారాజ్‌కు జై', 'జై భవానీ'.. నినాదాలతో థియేటర్ అంతా దద్దరిల్లింది. ఆ చిన్నారి వీడియోను విక్కీ తన ఇన్‌స్టాలో షేర్ చేసి కృతజ్ఞతలు తెలిపారు. "ఇది మేము సొంతం చేసుకున్న నిజమైన గౌరవం. నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. నీ దగ్గర ఉండి ఉంటే ప్రేమగా హత్తుకునే వాడిని. మీ అందరి ప్రేమాభిమానా లకు ధన్య వాదాలు. ఈ శంభాజీ రాజు కథ ప్రపంచం లోని ప్రతి ఇంటికీ చేరాలని కోరుకుంటున్నా. అలా జరగడం మా గొప్ప విజయం" అని క్యాప్షన్ పెట్టారు.ఇక ఈ చిత్రాన్ని వీక్షించిన విక్కీ భార్య కట్రీనా కైఫ్ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సినిమాలో విక్కీ నటన చూసి కత్రినా కైఫ్, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో గర్వంగా ఉన్నట్లు చెబుతున్నారు. కత్రిన సోషల్ మీడియాలో సినిమా గురించి పోస్ట్ పెట్టారు. విక్కీ నటన చూసి తాను ఆశ్చర్యపోయి నట్లు తెలిపారు. విక్కీ ఇక ఈ సినిమా పూర్తైన తర్వాత ప్రేక్షకులు థియేటర్ల నుంచి కన్నీళ్లతో బయటకు వస్తున్నారు. చివరి 40 నిమిషాలు సినిమా గురించి మాటల్లో చెప్పలే ను. మళ్లీ మళ్లీ చూడాలని పిస్తుంది. శంభాజీ మహారా జ్‌గా విక్కీ అవుడ్‌స్టాండింగ్ పెర్‌ఫార్మెన్స్ ఇచ్చా డు. తెరపై విక్కీ కనిపించిన ప్రతిసానీ ఇంటెన్‌సిటీ కనిపించింది. సినిమా కు పని చేసిన ప్రతి ఒక్కరి కష్టం తెరపై కనిపించింది" అంటూ కట్రీనా ప్రశంసల వర్షం కురిపించారు.



## విమర్శించకండి..!

తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :

'బేబీ' సినిమాతో నిర్మాతగా చక్కని గుర్తింపు తెచ్చుకున్నాడు ఎస్.కె.ఎన్. అంతకు ముందు కూడా దర్శకుడు మారుతీతో కలిసి పలు చిత్రాలను నిర్మించిన ఎస్.కె.ఎన్.కు 'బేబీ' స్టార్ ప్రొడ్యూసర్ హెూదాను కట్టబెట్టింది. ఆ సినిమాకు లభించిన సక్సెస్ తో ఇప్పుడు మరిన్ని చిత్రాలను పట్టాలెక్కించాడు. బేసికల్ గా ఫిల్మ్ జర్నలిస్ట్ అయిన ఎస్.కె.ఎన్. ఏ సినిమా వేడుకలో మాట్లాడినా... అది సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటుంది. అలా ఆయా సినిమాలకు పరోక్షంగా బోలెడు పబ్లిసిటీ చేసి పెడుతుంటాడు ఎస్.కె.ఎన్. అంత్యప్రాసలతో ఎస్.కె.ఎన్. చెప్పే డైలాగ్స్ కోసం అందరూ ఎదురు చూస్తుంటారు. చిన్న చమక్కుతో మాట్లాడి... ఆ తర్వాత సోషల్ మీడియాలో రకరకాల ట్రోలింగ్స్‌కు ఎస్.కె.ఎన్. కారణం అవుతుంటాడు. ఇటీవల 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఎస్.కె.ఎన్. మాట్లాడు తూ, "ఇక మీదట తాను, సాయి రాజేశ్ తెలుగు అమ్మాయిలను ప్రోత్సహించమని, అలా చేయడం వల్ల తమకు గొప్ప గుణపాఠం లభించిందని మాట్లాడాడు. దానిని కొందరు విమర్శించారు. ఓ తెలుగు సినిమా జర్నలిస్టు, తెలుగు సినిమా నిర్మాత అయి ఉండి... తెలుగు ఆర్టిస్టులను ముఖ్యంగా తెలుగు అమ్మాయిలను ఎలా కించపరుస్తావంటూ ఎస్.కె.ఎన్. మీద కొందరు నెటిజన్స్ ఎదురుదాడికి దిగారు. మరికొందరైతే... 'బేబీ'తో వైష్ణవి చైతన్యను ఎస్.కె.ఎన్. హీరోయిన్ చేశాడని, కానీ ఆమెతో అతనికి చెడిందని ఊహాగా నాలు చేశారు. ఈ వివాదంపై ఎట్టకేలకు ఎస్.కె.ఎన్. పెదివి విప్పాడు. తనవంతుగా వివరణ ఇచ్చాడు. 'డ్రాగన్' ప్రెస్ మీట్‌లో సరదాగా తాను చేసిన వ్యాఖ్యలను కొందరు సీరియస్ గా తీసుకుని చిలువలు పలవలుగా ప్రచారం చేస్తున్నారని వాపోయాడు. అంతేకాదు... జోక్ ను జోక్ గా తీసుకోవాలి తప్పితే... తన మీద నెగెటివ్ కామెంట్స్ చేయడం తగదంటూ వివరణ ఇచ్చాడు. తెలుగు అమ్మాయిలకు అవకాశాలు ఇవ్వడం, ప్రోత్సహించడంలో తాను ముందుంటానని చెప్పాడు. ఇంతవరకూ తెలుగులో తాము నిర్మించిన పలు చిత్రాల ద్వారా రేష్మ, ఆనంది, మానస, ప్రియాంక జవాల్కర్, వైష్ణవి చైతన్య, ఐశ్వర్య, ఖుషిత పరిచయం అయ్యారని, అలానే కొత్త సినిమా ద్వారా హారిక అనే అమ్మాయిని పరిచయం చేస్తున్నట్టు ఎస్.కె.ఎన్. తెలిపాడు. ఇప్పటికే తెలుగులో పలు చిత్రాలలో నటించిన ఈషా రెబ్బ, ప్రియా వడ్లమాని, హిమజా, ఇనయా వంటి వారినీ తాను ప్రోత్సహించానని వివరణ ఇచ్చాడు. తన కెరీర్‌లో ఎనభై శాతం తెలుగు అమ్మాయిలతోనే వర్క్ చేశానని, తెలుగు సినిమా రంగంలోని వివిధ శాఖలలో కనీసం 25 మందిని పరిచయం చేయాలన్నది తన టార్గెట్ అని ఎస్.కె.ఎన్. చెప్పాడు. ఓ ఉద్యమంలా తాను తెలుగు వారిని ప్రోత్సహిస్తున్నానని, దానిని అర్థం చేసుకుని సహకరించాలి కానీ ఇలా విమర్శించడం సబబు కాదని ఎస్.కె.ఎన్. ఆ వీడియో ద్వారా కోరాడు. తాను నిర్మిస్తున్న కొత్త చిత్రాల ద్వారా ఆర్ట్ డైరెక్టర్‌గా, రైటర్ గా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా తెలుగు అమ్మాయిలకు అవకాశం ఇచ్చానని చెప్పాడు. ఎప్పటికీ తన తొలి ప్రాధాన్యం తెలుగు అమ్మాయిలకే అని స్పష్టం చేశాడు ఎస్.కె.ఎన్. అయితే... తరచూ తన వ్యాఖ్యాలతో వార్తలలో నానుతూ ఉండే ఎస్.కె.ఎన్. కాంట్రవర్శీ కోసమే 'డ్రాగన్' ఫంక్షన్‌లో అలా మాట్లాడాడని, అతను కోరుకున్నదే జరిగిందని అంటున్నవారూ లేకపోలేదు.




## రజనీకాంత్ 'కూలీ'లో బుట్ట బొమ్మ స్పెషల్ సాంగ్.!

తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :

సూపర్ స్టార్ రజనీకాంత్ తన అప్‌కమింగ్ సినిమాలతో ప్రస్తుతం ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. ఇప్పటికే జైలర్ 2 అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తలైవా మరోవైపు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో, సాంగ్ ఆకట్టుకుంటున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఈ పాట కోసం బుట్ట బొమ్మ పూజా హెగ్దేను తీసుకోబోతున్నట్లు తమిళ చిత్ర సీమలో వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు పూజా హెగ్దే ప్రస్తుతం దళపతి విజయ్‌తో కలిసి జన నాయగన్ అనే చిత్రంలో నటిస్తుంది.

## శంభాజీ మహారాజ్ గురించి పాఠశాలల్లో ఎందుకు నేర్పించలేదు



తెలంగాణ ముచ్చట్లు, సినిమా న్యూస్ :

శంభాజీ మహారాజ్ జీవిత కథను 'ఛావా' సినిమాతో హృదయాలను హత్తుకునేలా చూపించారు దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ మరాఠా సామ్రాజ్యాన్ని పరిపాలించిన రెండో పాలకుడి పాత్రలో విక్కీ కౌశల్ జీవించేశారు. ఫిబ్రవరి 14న విడుదలైన ఈ చిత్రం భారీ విజయాన్ని అందుకుంది. తాజాగా దీనిపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. "ఈరోజే 'ఛావా' సినిమా చూశాను. ధైర్యం, నిస్వార్థం, తన పనిపై అంకితభావం, ఇలా ఎన్నో విషయాలు కలిసిన గొప్ప కథ ఇది. నిజయతీగా ఒక ప్రశ్న వేయాలనుకుంటున్నామనకు ఛత్రపతి శంభాజీ మహారాజ్ గురించి పాఠశాలల్లో ఎందుకు నేర్పించలేదు? ఆయన గురించి పుస్తకాల్లో ఎక్కడా ప్రస్తావించలేదు! కానీ అక్బర్ గొప్ప నాయకుడని.. న్యాయంగా పాలించిన చక్రవర్తి అని నేర్పించారు. ఢిల్లీలో ఓ పెద్ద రహదారికి ఔరంగజేబు రోడ్డు అని పేరు కూడా పెట్టారు. అలా ఎందుకు చేశారు?" అని తన పోస్ట్‌లో ప్రశ్నించారు.ఆకాశ్ చోప్రా పోస్ట్‌పై నెటిజన్లు తమ అభిప్రాయాలను షేర్ చేస్తున్నారు. ఓ నెటిజన్ మీరు చరిత్ర నేర్చుకోలేదా అని అడగ్గా ఆకాశ్ చోప్రా అతడికి సమాధానమిచ్చారు. 'నేను టాపర్‌ని. చరిత్రలో నాకు 80 శాతం మార్కులు వచ్చాయి' అని రిప్లై పెట్టారు. కొందరు ఈ మాజీ క్రికెటర్ ప్రశ్నలకు సపోర్ట్‌గా ఉండగా, మరికొందరు దీన్ని వివాదాస్పదంగా మార్చవద్దని అంటున్నారు. దేశవ్యాప్తంగా 'ఛావా' అద్భుతంగా ఆడుతోంది. తొలిరోజే రూ.31 కోట్లు వసూళ్లు చేసిన ఈ సినిమా ఇప్పటివరకు రూ.121 కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. బాలీవుడ్ చరిత్రలో ఏ హిస్టారికల్ సినిమాకు ఈ స్థాయిలో ఓపెనింగ్ రాలేదని ట్రేడ్ వర్గాలు తెలిపాయి. విడుదలైన తర్వాత మరికొన్ని థియేటర్లు పెంచారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6,670 షోలు ప్రదర్శిస్తున్నారు. ఇందులో విక్కీ కౌశల్ శంభాజీ మహారాజ్‌గా కనిపించగా, ఆయన భార్య యేసుబాయిగా రష్మిక నటించారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in